# బొమ్మలు చెప్పిన కమ్మని కథలు

## పిల్లల కథలు

వేంపల్లి రెడ్డినాగరాజు





బాలసాహిత్యం
మహతీకృష్ణ పబ్లికేషన్స్

# కథల వరుస


| | | |
|---|---|---|
| దేవత అనుగ్రహం | ... | 1 |
| కాకి - కడవ | ... | 3 |
| ముందుచూపు | ... | 5 |
| చేపల వేట | ... | 7 |
| నిజమైన గెలుపు | ... | 9 |
| మిత్రధర్మం | ... | 11 |
| చేటు తెచ్చిన గర్వం | ... | 13 |
| చాడీలు చెబితే... | ... | 15 |
| యుక్తి | ... | 17 |
| మూర్ఖత్వం | ... | 19 |
| ఓపిక ఫలితం | ... | 21 |
| అత్యాశ | ... | 23 |
| మంచివాళ్ల స్నేహం | ... | 25 |
| బుద్ధిబలం | ... | 27 |
| ఎత్తుకుపైఎత్తు | ... | 29 |
| కుందేలు తెలివి | ... | 31 |






కీర్తిశేషులు శ్రీమతి సూళగిరి విజయలక్ష్మి జనార్ధనరాజు గార్ల

దివ్య ఆశీస్సులతో...

# చేపల వేట

అనగనగా ఒక రాజు. ఆయనకు ఏడు మంది కొడుకులు.

గురుకులంలో చదివేవాళ్లంతా వేసవి శెలవుల్లో ఇంటికి వచ్చారు.

కాలక్షేపం కోసం గాలాలు సిద్ధం చేసుకొని చేపల వేటకి బయలు దేరారు.

అయితే నది ఒడ్డుకు వెళ్లిన వాళ్లకి పూర్తిగా ఎండిపోయివున్న నది కనిపించింది.

చేపలు దొరకలేదనే బాధతో దిగులుగా ఇంటిముఖం పట్టారు రాకుమారులు.

నిరాశగా వెళుతున్నవాళ్లకి దారినపోయే దానయ్య ఎదురుపడ్డాడు.

వాళ్ల దిగులను గమనించి “రాకుమారులూ మీరంతా ఎందుకంత నిరాశగా వున్నారు?” అడిగాడు దానయ్య.

“చేపల కోసం వచ్చాం, ఒక్క చేపకూడా దొరకలేదు” బదులిచ్చారు వాళ్లు.

“నదిలో నీళ్లేలేకుంటే చేపలు ఎలా దొరుకుతాయి?” చెప్పాడు దానయ్య.

“నీళ్లు ఎందుకు లేవు?” ప్రశ్నించారు రాకుమారులు.

“ఆకాశం వర్షించక పోవడం వల్ల” సమాధానం చెప్పి తనదారిన తాను వెళ్లిపోయాడు దానయ్య.

“ఆకాశమా, నువ్వు ఎందుకు వర్షించలేదు?” తలలు పైకెత్తి అడిగారు రాకుమారులు.

“వరుణదేవుడు మేఘాల్ని కరిగించలేదు కాబట్టి” బదులిచ్చింది ఆకాశం.

“వరుణదేవుడా మేఘాల్ని ఎందుకు కరిగించలేదు?” ప్రశ్నించారు రాకుమారులు.

“భూమిపై చెట్లన్నీ మోళ్లుగా మారి ఏమాత్రం గాలి వీయకుంటే ఎలా కరిగించేది?” అన్నాడు వరుణదేవుడు.

“భూమాతా, చెట్లన్నీ ఎందుకు మోళ్లుగా మారాయి?” అడిగారు వాళ్లు.

“మీ మానవులు నాపై పెరిగిన చెట్లన్నీ పూర్తిగా నరికి వేస్తున్నారు, అందుకే వానలు కురవక ఈ కరువులు వస్తున్నాయి” చెప్పింది భూమాత.

“కరువంటే ఏమిటి?” అడిగారు రాకుమారులు కుతూహలంగా

“చెట్లు నరికి వేస్తే వానలు కురవవు, అందువల్ల కుంటలు, చెరువులు, నదుల్లో నీళ్లు లేక పంటలు పండవు, తినేందుకు తిండి గింజలు దొరకవు, చివరికి కొన్నాళ్లకు త్రాగేందుకు నీళ్లు కూడా దొరక్క మనం ప్రాణాలు కూడా పోగొట్టుకోక తప్పదు, ఇదే కరువంటే” చెప్పింది భూమాత

“అమ్మో అయితే మనం ఈ కరువు ప్రమాదం నుండి గట్టెక్కాలంటే ఏంచేయాలి?” భయంగా అడిగారు రాకుమారులు.

“ఉన్న చెట్లను ఇకనైనా నరకకుండా కాపాడుకోవాలి, కొత్తగా మొక్కలునాటాలి, అప్పుడే ఈగండంనుండి మనం గట్టెక్కగలుగుతాం” వివరంగా చెప్పింది భూమాత.

“అయితే మేమంతా మొక్కలు నాటుతాం” ముక్తకంఠంతో చెప్పారు రాకుమారులు.

కాలం విలువైనదనీ, దాన్ని ఎప్పుడూ వృధా చేయరాదనీ గురువు గారు చెప్పిన మాటల్ని గుర్తు చేసుకొంటూ రాకుమారులంతా శెలవులు ముగిసేలోగా తమ రాజ్యమంతా వేల, లక్షల మొక్కలు నాటారు.

అవి ఏపుగా పెరిగి పెద్ద చెట్లగా, పెద్దపెద్ద వనాలుగా మారాయి. మేఘాలు కరిగి మరుసటి ఏడాది దండిగా వానలు కురిసాయి. చెరువులు, నదులన్నీ పూర్తిగా నిండి నీళ్లతోనూ, చేపలతోనూ కళకళ లాడాయి.

పచ్చదనం సంతరించుకొన్న ఆ రాజ్యంలో తిండిగింజలు కొదవ లేకుండా పండి కరువు ఛాయలు పూర్తిగా తొలగిపోయాయి.

కాబట్టి పిల్లలూ, మనం కూడా మొక్కలను నాటుదామా మరి..!

✤

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Bommalu+Cheppina+Kammani+Kathalu+Mahati+Krishna+Publications**

* * *